*IOSR Journal Of Humanities And Social Science (IOSR-JHSS)*
*Volume 21, Issue 1, Ver. 5 (Jan. 2016) PP 108-110*
*e-ISSN: 2279-0837, p-ISSN: 2279-0845. www.iosrjournals.org*

# అబ్బూరి ఛాయాదేవి కథలలో స్త్రీ స్థితిగతులు

## ABBURI CHAYADEVI KATHALALO STHREE STHITTHIGATHULU

**బి. మేరి కుమారి** B.MARY KUMARI
**జె.యం.జె మహిళా కళాశాల (స్వయంప్రతిపత్తి), తెనాలి.** J.M.J Women's College(Autonomous), Tenali.

బహుముఖ ప్రజ్ఞాశాలి శ్రీమతి అబ్బూరి ఛాయాదేవి. ఛాయాదేవి స్టైఫాన్ త్వైక్ కథలకు అనుసరణ చేశారు. వీరి కథలు హిందీ, మరాఠి, తమిళ, స్పానిష్ భాషలలోకి అనువదింపబడినాయి. వీరు రాసిన అనేక కథలు తెలుగు, ఆంగ్ల సంకలనాలలో చోటు చేసుకున్నాయి.

<u>కర్త – కర్మ – క్రియ</u> :

1975వ సంవత్సరము అంతర్జాతీయ మహిళా సంవత్సరముగా ప్రకటింపబడిన సందర్భముగా ఈ కథను ఆ సంవత్సరానికి అంకితం ఇచ్చారు. ఆఫీసుల్లో అధికారులు కొందరు, పురుషాధిపత్యాన్ని ప్రదర్శిస్తూ ఆడవాళ్ళను లైంగిక హింసకు ఎలా గురిచేస్తారో తెలియజేస్తూ, వారిలో మంచి వాళ్ళు ఉంటారని ఈ కథ తెలియజేస్తుంది.

వనజ పనిచేసే ఆఫీసు డైరెక్టర్ గౌరీ శంకర్ వనజ ఎంతో శ్రద్ధగా, దీక్షగా పనిచేస్తుందని అభినందించేవాడు ఆ అదృష్టానికి ఆమె మురిసిపోయేలా రెండో సంవత్సరం నుంచి ఆమె పాట్లు ప్రారంభమయ్యాయి. తర్వాత ఆమె పనిని మెచ్చుకోవడం మానేసి ఆమెను మెచ్చుకోవటం ప్రారంభించాడు. మొదట్లో సహజంగా సిగ్గుపడింది. క్రమంగా అతనికి చెయ్యివాటుతనం ఆరంభమయ్యింది. నేనలాంటి మనిషిని కాను అని చీదరించింది వనజ.

అప్పటి నుంచి గౌరిశంకర్‌కు వనజ అంటే మంట. ప్రతి పనిని విమర్శించడం మొదలు పెట్టాడు. ఒకొక్కసారి రాజీనామా ఇవ్వాలన్నంత ఉద్రేకం కలిగింది కుటుంబ పరిస్థితిని తలచుకుని దు:ఖం మింగుకునేది. తనని తానే సమాధాన పరచుకొని ఎక్కడికి వెళ్ళినా ఇంతే కదా! ఆఫీసు మారినంత మాత్రాన, మనుష్యుల నైజగుణాలు మరతాయా అనుకుని నిర్లిప్తత అలవర్చుకుంది. గౌరీశంకర్ ప్రమోషన్ కోసం అప్లయ్ చేయించి కావాలని, అవమానించడం చేస్తాడు. వనజ తోటి ఉద్యోగస్తులు వనజచేత అర్జీ పెట్టించారు. కాపీ డైరెక్ట్‌కు వెళ్ళింది. అప్పటినుంచి వనజకు ప్రచ్ఛన్న

యుద్ధం ప్రారంభమైంది. ఈ సంగతి అంతా డైరెక్ట్ జనరల్‌కి పూసగుచ్చినట్లు ఉత్తరం రాసింది వనజ. ఆ ఉత్తరానికి గౌరిశంకర్ నవ్వుతూనే మందలించాడు, వనజకు అభయమిచ్చాడు. ప్రమోషన్ వచ్చే సమయంలో ఆమెకు అన్యాయం చేయాలని చూస్తాడు. వనజ ముందుగానే అర్జీ పెట్టుకోవటం వలన గౌరీశంకర్ గురించి తెలుసుకున్న డైరెక్టర్ ప్రమోషన్ వనజకే ఇచ్చాడు. ఈ విషయం తెలుసుకున్న ఆఫీసు సిబ్బంది అంతా సంతోషించారు. గౌరీశంకర్ సర్వాధికారని, సృష్టికర్త అనీ అనుకుంటాడు. తనేం చేసినా కిందివాళ్ళు నోరు మూసుకుని అనుభవించాలనుకుంటాడు. ప్రమోషన్ ఆర్డర్ చేతికిస్తూ గౌరీశంకర్ నీచంగా మాట్లాడడంతో దు:ఖపడుతుంది వనజ.

ఎంత బుద్ధిచెప్పినా గౌరీశంకర్ లాంటి వారినైజం మారదు. స్త్రీల పట్ల, ఉద్యోగినుల పట్ల చిన్న చూపు చూడటం మానరు అని రచయిత్రి సందేశం.

<u>ఉప గ్రహం</u> :

ఒక శ్రీమతి కొత్తగా భర్తతో కాపురానికి వస్తుంది ఆ భర్త పొద్దున తొమ్మిదిన్నరకి ఆఫీసుకి వెళ్ళిన దగ్గర నుంచి సాయం కాలం ఆరుగంటల వరకు ఒంటరిగా గడిపి, ఆయన ఎప్పుడొస్తారా ? అని ఎప్పుడు కబుర్లు చెప్పుకుంటూ గడుపుదామా అని తహతహలాడుతుంది. కానీ ఆ భర్త మాత్రం ఆమెతో సరదాగా గడపాలనుకోడు. ఆదివారం సినిమా అంటేకూడ విసుగు, ఆమెతో ఎవ్వరితోనైనా సరదాగా మాట్లాడినా సహించడు. అప్పుడు భార్య ఇంట్లో కూర్చోకుండా, ఉద్యోగం చేస్తుంటే నాకు బోర్ ఉండదూ. నాకు ఫ్రెండ్స్ ఉండేవారు. నేనూ ఇలా భర్తను పట్టుకుని పాకులాడవలసిన అగత్యం కాని, భర్త చుట్టూ తిరగాల్సిన కర్మగానీ ఉండవు కదా అనుకుంటుంది. అపును నేను ఇలా భర్తను పట్టుకుని పాకులాడవలసిన అగత్యంకాని, భర్త చుట్టూ తిరగాల్సిన ఖర్మగానీ ఉండవు అనుకుంటుంది. ఏదన్నా ఉద్యోగంలో చేరతాను అనుకుంటుంది ధైర్యంగా.

ఆడవాళ్ళు తమంతట తాముగా సంపాదించుకోవాలని రచయిత్రి సందేశం.

# బోన్‌సాయ్ బ్రతుకులు

బోన్‌సాయ్ అనేది ఒక కళ. జపాన్ దేశంలో ఒక స్పెషల్ పద్ధతిలో చెట్లను పెంచడాన్ని బోన్‌సాయ్ అంటారు. మర్రిచెట్టు లాంటి మహావృక్షాన్ని కూడా పూలకుండీలో పెంచవచ్చు. ఊడలు దిగేటట్టు పెంచవచ్చు. చిన్నపూల తొట్టెలో దానిమ్మ మొక్క ఎప్పటికప్పుడు కొమ్మలు కత్తిరిస్తూ మధ్య మధ్య తొట్టె మారుస్తూ చిన్న సైజు చెట్టును చేసి కాయలు కాయిస్తే చూడటానికి ముచ్చటగా ఉంటుంది. పెరట్లో తురాయి లాంటి చెట్లను కూడా కుండిలో బంధించవచ్చు. రచయిత్రి ఈ చెట్లను ఢిల్లీ వెళ్ళినప్పుడు చూసి జండర్ వివక్షతో ఆడపిల్లను అణిచివేసే కుటుంబాలు గుర్తుకు వచ్చాయి. సంప్రదాయ కుటుంబాలలో ఆడపిల్లకు చదువు ఎందుకు? చాకలిపద్దు రాయటం వస్తే చాలదా అని మగపిల్లవాడిని మాత్రం చదువుకు పంపి, ఆడపిల్లకి పెళ్ళి చేస్తారు. ఒక దశాబ్దం తర్వాత పుట్టిన చెల్లెలు అదృష్టవశాత్తు చదువుకుని ఉద్యోగం చేస్తుంటుంది. చాలారోజులు గడిచాక చెల్లెలింటికి చుట్టపు చూపుగా వచ్చిన అక్క ఈ బోన్‌సాయ్‌లను, కుండీలలో చూస్తుంది. చెల్లెలు వాటి ప్రత్యేకతను వివరిస్తుంది. ఎందుకో కళను మెచ్చుకోలేకపోతుంది. నేలమీద పెరిగే చెట్టు ఎంతో మందికి నీడను ఇస్తుంది. దాన్ని విశాలంగా స్వేచ్ఛగా ఎదగనివ్వాలి అని ఆవేదన చెందుతుంది.

బోన్‌సాయ్ చూడటానికి ముచ్చటగా ఉంటుంది. వెయ్యి కళ్ళతో దాన్ని కాపాడాలి ఏ చిన్న తాకిడి తట్టుకోలేదు. తనే ఒకరిమీద ఆధారపడినప్పుడు మరొకరికి కూడ నీడ ఏమీ ఇవ్వగలదు? అని ప్రశ్నిస్తుంది.

ఆడదానికి మగవానికి పెంపకంలో ఉన్న తేడా వల్లనే ఆడదాని బతుకు బోన్‌సాయ్ మాదిరి అయిందని అక్క బోన్‌సాయ్‌తో తన జీవితాన్ని పోల్చుకుంది. పంజరంలో బంధించిన చిలకను విడిచిపెట్టి స్వేచ్ఛా విహంగాన్ని చేసినట్టు బోన్‌సాయ్ చెట్లకీ పూలకుండీలు నుంచి విముక్తి కలిగించాలని, అలాగే స్త్రీ పురుష భేదభావం లేకుండా ఆడపిల్లని చదివిస్తే భర్తమీద ఆధార పడటం ఉండదు అనే ఉద్రేకం ఛాయాదేవి గారి కథలో కన్పిస్తుంది.

స్త్రీని నిస్సహాయురాలిని చేసి, ఆమెను మానసికంగా ఎదగనీయని ఈ పితృస్వామ్య సమాజాన్ని నిలదీసిన కథ బోన్‌సాయ్ బ్రతుకులు.


**ఆధార గ్రంథాలు :**

**1. అబ్బూరి ఛాయాదేవి – అబ్బూరి ఛాయాదేవి కథా సాహిత్యం**